# అణాకాని తప్పులు

చంద్రం స్వతహాగా మంచివాడే అతనెప్పుడు ఒకర్ని మోసగించలేదు. చిన్నప్పటినుంచి మంచి వాతావరణంలో పెరిగాడు

ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటులో ఎల్. డి. సి. వుద్యోగం సంపాదించాడు. అంత మంచివాడు మంచి వుద్యోగంలో ప్రవేశించటం చాల మందికి సంతోషం గల్గించింది అక్కడ కూడ తన మంచితనం వల్ల అందర్నికూడ కట్టుకొని పలుకుబడి సంపాదించాడు

నిజంగా అది శాపమే అయివుంటుందేమో! గవర్నమెంటులో పనిచేస్తున్న ఈ తరగతి గుమాస్తా యిండ్లల్లో కరువుకాటకాదులు ప్రతి నెల 11 వ రోజునుంచి ప్రవేశిస్తాయి. చంద్రంమాత్రం దేముడా యేం? అతనూ ఈ పదకొండవ అవతారం దర్శించవలసిందే!

నల్గురికీ మంచిగా వుంటాడు కాబట్టి అప్పులు పుట్టుతాయి! ఎంతో నమ్మకస్తుడు కూడా నేమో అతనడిగితే అప్పులేదనరు.

ఒకసారి శెట్టి అంగట్లో కాల్గేట్ టూత్ పేస్టు కొని రూపాయిచ్చాడు శెట్టి అది చూచుకోకుండా గల్లాలో వేసుకున్నాడు. ఇంకోకరికేవో సరుకులిచ్చి తరువాత చంద్రానికి చిల్లర4-1-0 ఇచ్చాడు, అతను 5 రూపాయల నోటు ఇచ్చాడు అనుకొని

"ఏం శెట్టిగారు? ఇలా అయితే మీరు వాదిలా తీయాల్సిందే! నేనిచ్చింది రూపాయి మంచివాకే" అంటూ చంద్రం అణా తీసుకొని బయటకు నడిచాడు.

శెట్టికి అప్పటినుంచి చంద్రం అంటే ఎంతో నమ్మకం! ఇలాంటివి చంద్రాన్ని గురించి ఎన్నో చెప్పుకోవచ్చు కాని మచ్చుకొకటి చాలుగా! అన్నమంతా పట్టి చూడాలా?

అది 26 తేది అతన్ని ఇంకో ఊరు మార్చబోతున్నారని తెల్సింది అప్పటికి చిల్లిగవ్వ లేదు చేతిలో. పాలు, పెరుగు వాళ్ళకు డబ్బులిచ్చి ఇంటి అద్దె వగైరాలు తేమల్చి శెట్టికివ్వాల్సిన 18 రూపాయలిచ్చి బయలుదేరాలంటే కనీసం 50 రూపాయలు కావాలి వీటికే. కుటుంబానికి ప్రయాణపు ఖర్చులు? అన్నీ ప్రశ్నలే!

కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి వస్తున్నాడు ఆరింటికి మనస్సు ఆలోచిస్తోంది కాళ్ళు నడుస్తున్నాయి! జేబులో చేయిపెట్టి చూచుకున్నాడు కాని వుంది ప్రక్కనే వున్న కిళ్ళీదుకాణం దగ్గర ఆగి "స్టార్ సిగరెట్ ఒకటి" అన్నాడు

"స్టార్ లేదు ప్లేయర్సు వున్నాయి"

చంద్రం ఒకటివ్వమన్నాడు అతనన్నది బియర్సు అనుకొని దాన్ని తీసుకొని అంటించి ఒక దమ్ము పీల్చి, పొగసిగరెటు నిప్పమీద ఉదుతూ దాన్ని చూచాడు అది ప్లేయర్సు! తన అదృష్టం అనుకున్నాడు. తెలేకుండానే కల్సివచ్చింది అణాకాని

### "శ్రీసాయిశ్రీ"

అది బియర్సు కాదు, ప్లేయర్సు అని తెల్సుకొని డబ్బు ఇచ్చే అతని మంచితనం ముఖం త్రిప్పుకుంది. అతని వ్యక్తిత్వం దెబ్బతిన్నది సమయంచూచి చెడు మంచి మీద దెబ్బ తీసింది

ఒక్క అడుగువేయగానే "సార్ ఇక్కడ కానే వుంది. అది ప్లేయర్సు 0-1-3 రావాలి"అన్నాడు కిళ్ళీ కొట్టువాలా! అతనికి ఒక్క నిమిషంలో ఆటం బాంబు తన కాళ్లకింద నే పగిలినట్లుంది. తన గుండె నెవరో పిసికినట్లుంది. ముఖాన చెమట పొంగింది తన నిజాయితీ ఏమైంది? తను ఏదో సమాధానం చెప్పాలి! అబద్ధం ఆడాలి! తప్పదు తాను ఒక అణాకాని కోసం రెండు తప్పులు చేయాలి! మరి పరువుతక్కెద్దూ?

"అరే! పర్సు మర్చిపోయాను ఇంటి దగ్గర " అని అనగల్గాడు జేబులు తడుముకుంటూ వడివడిగా అనలేక ఒక్కొక్క అక్షరమే అనగల్గాడు. దేనికైనా అలవాటుండాలి!

"తర్వాత ఇవ్వవచ్చు మీ దగ్గ రెక్కడికి పోతుంది?"

"వెధవది సెలాఖరుకదూ ." అని ఏదో అర్థంలేని మాటగొణిగి ఇంటికొచ్చాడు చరచర తారాజువ్వలాగా. రహస్యంగా భార్యను పిల్చి, " 0-1-3 వుందా? అని అడిగాడు

" ఆ! నాదగ్గరెక్కడిది? అయినా ఎందుకు?"

తన ఘనకార్యం చెప్పాలి లేదా ఇంకో అబద్ధం! నామర్దా అయినా అసలు సంగతి చెప్తే 0-1-3 అప్పు అయినా తెస్తుంది పక్కింటి మామ్మగారి దగ్గరైనా, తన పరువు భార్యదగ్గర పోయినా బయట వుంటుందిగా. చెప్పాడు. పాట్ల చెక్కలయ్యేట్లు నవ్వి ఆవాల డబ్బాలో నుంచి బేడా కాసు తీసి ఇచ్చింది అర్ధాంగి.

పాలిపోయిన ముఖంతో ఆ బేడా కాసు తీసుకొని అంగడి వానికిచ్చాడు. తన పరువు భార్య దాపరికంవల్ల దక్కింది. కాబట్టే ఒక కానికి అకులు, ఒక కానికి వక్కలు, బాబుగాడికి కానికి మిఠాయి తీసుకొని, ఇంటి ముఖం పట్టాడు అవమానపు చెమట తుడుచుకుంటూ. ★


